# కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు



జాతీయ రహదారిపై ధర్నా నిర్వహిస్తున్న గొల్ల కురుమలు, బీఆర్ఎస్ నాయకులు

## సంక్షేమాన్ని అడ్డుకుంటున్నారని జాతీయ రహదారిపై గొల్ల కురుమలు, బీఆర్ఎస్ నాయకుల ధర్నా

బొంరాస్‌పేట, అక్టోబర్ 15 : ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అంద కుండా అడ్డుకుంటున్న కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన విధంగా బుద్ధి చెబుతారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం తెల్లవారుజామున బొం రాస్ పేట మండలంలోని నాందార్‌పూర్ గ్రామంలో గొల్ల కురుమలకు పంపిణీ చేయడానికి తీసుకువచ్చిన గొర్రెలను కాంగ్రెస్ నాయకులు పట్టుకుని పంపిణీని అడ్డుకున్నందుకు నిర సనగా ఆదివారం తుంకిమెట్లలో జాతీయ రహదారిపై లబ్ధిదారులు, యాదవ సంఘాలు, బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న బీఆర్ఎస్ బొం రాస్ పేట, దుద్యాల మండలాధ్యక్షులు కోట్ల యాదగిరి, చాంద్‌పాషా, పీఏసీఎస్ చైర్మన్ విష్ణు వర్ధన్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రావణ్ గౌడ్, యాదవ సంఘం నాయకులు మధుయాదవ్, రామకృష్ణ యాదవ్ తదిత రులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేదల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే ఎన్నికల కోడ్ పేరుతో వాటిని కాంగ్రెస్ నాయకులు అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఎప్పుడో డీడీలు కడితే మంజూరైన గొర్రెలను లబ్ధిదాలకు పంపిణీ చేయడానికి తీసుకువస్తే ఓర్వ లేని కాంగ్రెస్ నాయకులు వాటిని పంపిణీ చేయకుండా అడ్డుకోవడం విచారకరమని అన్నారు. కాంగ్రెస్ నాయకులు తీరు మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీలు నారాయణరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు మహేందర్, నాయకులు దేశ్యానాయక్, రమణారెడ్డి, బండ శీను తదితరులు పాల్గొన్నారు.

**అర్హులందరికీ సంక్షేమ పథకాలు**

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని యాదవ సంఘం నాయకులు వెంకటేశ్, రామకృష్ణ యాదవ్, మధుయాదవ్, బాలప్ప అన్నారు. కాంగ్రెస్ నాయకులు గొర్రెల పంపిణీని అడ్డుకోవడాన్ని వారు ఖండించారు. గొర్రెల పం పిణీ పథకం అనేది పాతదని, ఇది నిరంతర ప్రక్రియ అని, కాంగ్రెస్ నాయకులు ఎన్నికల నిబంధనలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. గొల్ల కురుమలు కేసీఆర్ వైపే ఉన్నారన్నారు. గొర్రెల పంపిణీని అడ్డుకుని జీవనోపాధిని అడ్డుకోవడం తగదన్నారు.

## నేడు ఎన్నికల ప్రచారం

### ప్రారంభించనున్న మంత్రి, ఎమ్మెల్యే

బొంరాస్‌పేట, అక్టోబర్ 15 : బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సోమవారం బొంరాస్‌పేట మండలంలోని మదన్‌పల్లి గ్రామం నుంచి ప్రారంభించ నున్నా రు. కొడంగల్ నియోజకవర్గానికి ఈశాన్యంలో ఉన్న మదన్‌పల్లి నుంచి ఎన్ని కల ప్రచారాన్ని ప్రారంభించడం రాజకీయ పార్టీలు ఆనవా యితీగా పాటిస్తున్నాయి. ఎమ్మెల్యే పట్నం నరేం దర్‌రెడ్డి 2018లో కూడా తన ఎన్నికల ప్రచా రాన్ని మదన్‌పల్లి నుంచే ప్రారంభించారు. సోమవారం ఉదయం మదన్‌పల్లి గ్రామంలోని శ్రీ ఆంజ నేయస్వామి దేవాలయంలో మంత్రి, ఎమ్మెల్యే పూజలు నిర్వహించి ప్రచారం ప్రారం భిస్తారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోట్ల యాదగిరి తెలిపారు. అనంతరం మద న్‌పల్లి తండా, బురాన్‌పూర్, సూర్యానాయక్ తండా, కూభ్యానాయక్‌తండా, గట్టెగాని తండా, టేకుల గడ్డతండా, సాలిండాపూర్ లలో ప్రచారం నిర్వహి స్తారని ఆయన తెలి పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్ని సభలను విజయవంతం చేయాలని కోరారు.

## అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తే చర్యలు

దౌల్తాబాద్, అక్టోబర్ 15: గ్రామాల్లో అను మతులు లేకుండా మద్యం విక్రయాలు జరిపితే కేసులు నమోదు చేస్తామని దౌల్తాబాద్ ఎస్ఐ రమేశ్‌కుమార్ హెచ్చరించారు. ఆదివారం దౌల్తా బాద్ మండలంలో విలేకరులతో మా ట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో బెల్టు షాపులపై ప్రత్యేక నిఘా పెడుతున్నట్లు తెలిపారు. బెల్టు షాపుల్లో విక్రయాలు జరుపుతున్న సమాచారం ఇవ్వాలని సూచించారు. దౌల్తాబాద్ మండలానికి కర్ణాటక సరిహద్దు నుంచి వచ్చే గ్రామాల్లోకి మద్యం అక్రమ రవాణా ను అరికట్టేందుకు చెక్ పోస్ట్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యేక టీమ్‌లతో గ్రామాల్లో తనిఖీలు చేపడుతున్నట్లు ఎస్ఐ రమేశ్‌కుమార్ వెల్లడించారు

## అవెన్యూ ప్లాంటేషన్‌తో రహదారులకు పచ్చని శోభ



బొంరాస్‌పేట రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లు

బొంరాస్‌పేట, అక్టోబర్ 15: అడవుల పెంపుదలే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన తెలంగాణకు హరితహారం కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తున్నది. ఏడు విడుతలుగా చేపట్టిన హరి తహారం కార్యక్రమంలో ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతిని ధులు భాగస్వాములై మండలంలో విరివిగా మొక్కలు నాటారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఇండ్ల ముం దు, ఖాళీ స్థలాలు, పొలం గట్లపైన, అటవీ ప్రాంతాల్లో, వైకుంఠ ధామాల్లో, పల్లె ప్రకృతి వనాల్లో వివిధ రకాల మొక్క లు నాటారు. అధికారులు అవెన్యూ ప్లాంటేషన్‌పై దృష్టి సారించి మొక్కలు నాటగా, అవి ఏపుగా పెరిగి ప్రయాణికులకు ఆహ్లాదాన్ని అందిస్తున్నాయి.
మండలంలోని మెట్లకుంట నుంచి రేగడిమైలారం వరకు హైద రాబాద్-బీజాపూర్ రహదారికి ఇరువైపులా 15 కిలో మీటర్లు రోడ్డుకు ఇరువైపులా ఆరువేల మొక్కలు నాటారు. అదేవి ధంగా 58 కిలో మీటర్ల పొడవునా పంచాయతీరాజ్, ఆర్అం డ్‌బీ రహదారులకు ఇరువైపులా 28 వేల మొక్కలు నాటారు. మొక్కల సంరక్షణకు ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్‌తో పాటు మొక్కలకు నీళ్లు పోసేందుకు ట్యాంకర్‌ను మంజూరు చేయడంతో పారిశుద్ధ్య కార్మికులు రోజూ కలుపు తీస్తూ, నీళ్లు పోస్తూ సంరక్షిస్తున్నారు. నాటిన మొక్కలను సంర క్షించే విషయంలో ఉన్నతాధికారులు పంచాయతీ కార్యదర్శు లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో కార్యదర్శులు కూడా నిత్యం మొక్కల సంరక్షణ బాధ్యతను చూస్తున్నారు. ఒకప్పుడు చెట్లు లేక బోసిపోయినట్లు కనిపించే రహదారులు అధికారుల చొరవతో అవెన్యూ ప్లాంటేషన్ ద్వారా కొత్త అందాలను తీసు కువచ్చింది. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల ఆవరణ లల్లో నాటిన మొక్కలు కూడా పెరిగి ఆహ్లాదమైన వాతావరణం నెలకొన్నది.

### మొక్కలు బాగా పెరిగాయి



హరితహారంలో నాటిన మొక్కలు ఏపుగా పెరిగాయి. నాటినప్పటి నుం చి వాటిని కాపాడటానికి చర్యలు తీసుకుంటున్నాం. రోజూ ట్యాంకర్ తో నీళ్లు పోస్తూ, కలుపు తీస్తూ శ్రద్ధ తీసుకుంటున్నాం. అధికారులు కూడా తరచూ పరిశీలించి తగిన సలహాలు, సూచనలు ఇస్తున్నారు.

– కావలి నారాయణ, మెట్లకుంట సర్పంచ్

### అవెన్యూ ప్లాంటేషన్ బాగుంది



హరితహారంలో భాగంగా అవెన్యూ ప్లాంటేషన్‌పై ఎక్కువగా దృష్టిపెట్టి మొక్కలు నాటాం. జాతీయ రహదా రితో పాటు పీఆర్, ఆర్అండ్‌బీ రోడ్లకు ఇరువైపులా 58 కిలో మీటర్ల మేర 28 వేల మొక్కలు నాటాం. మొక్కల సంరక్ష ణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. అందరి సహకారంతో నాటిన మొక్కలు బాగా పెరిగాయి

– మల్లికార్జున్ యాదవ్, ఏపీవో

## ప్రచార రథాలు సిద్ధం



వికారాబాద్, అక్టోబర్ 15: శాసన సభ ఎన్నికల సందర్భంగా ప్రచార రథా లను బీఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధం చేశారు. వికారాబాద్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రెండు ప్రచార రథాలు అందుబాటులో ఉన్నాయి. ఎమ్మె ల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని రాసి ఉంది. రథంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ ఫొటోలతో పాటు కారు గుర్తు ఫొటోలు ఉన్నాయి.

## కొడంగల్‌లో బీఫాం సంబురం..



పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు..

కొడంగల్, అక్టోబరు 15: గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభంజనం ఏవిధంగా కొనసాగిందో, ఈ సారి జరిగే ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ పార్టీ ప్రభంజనం కొనసాగుతుందని బీఆర్ఎస్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక అంబే ద్కర్ కూడలిలో పట్నం నరేందర్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుంచి బీ ఫాం అందుకున్న సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణుల సంబురం అంబరా న్నంటింది. బాణాసంచాతో పెద్ద ఎత్తున సంబురం జరుపుకున్నారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని హామీలు ఇచ్చినప్పటికీ బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే సత్తాలేదన్నారు. మాయ మాటలు, నీతిమాలిన రాజకీయం చేసే నాయకులకు ఈ ఎన్నికల్లో ప్రజల చేతిలో పరాభవం తప్పదని హెచ్చరించారు. సీటు కోసం, అధికారం కోసం తాపత్రయపడే నాయకులు ఏనాడూ ప్రజా సంక్షేమాన్ని కోరుకోలేరనేది ప్రజలు గ్రహించారని, ఎన్నికల వేడి ప్రారంభం కాకుండానే కాంగ్రెస్ కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాలు ప్రజ లకు అందకుండా చేసేందుకు రేవంత్‌రెడ్డి పన్నాగం పన్నుతున్నారని, ఇదే వరుస కొనసాగితే కుల వృత్తి సంఘాలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం గా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మధుసూదన్‌రావు యాదవ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, బొంరాస్‌పేట పీఏసీఎస్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, బొంరాస్‌పేట మాజీ వైస్ ఎంపీపీ నారా యణరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చాంద్‌పాషా, నవాజోద్దీన్, చిన్న పకీరప్ప, కోట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లకీ సేవ..



వికారాబాద్, అక్టోబర్ 15 : దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ అనంతపద్మనాభస్వామి వారిని ఆదివారం అనంతగిరి నుంచి వికారాబాద్ పట్టణంలోని ఆలంపల్లి అనంతపద్మనాభస్వామి ఆలయం వరకు భక్తులు పల్లకీ సేవలో ఊరేగింపుగా తీసుకొచ్చారు. బండబావి వద్ద పూజల అనం తరం రామయ్యగూడలో స్వామివారు సేద తీరారు. అక్కడ భక్తులు భజ నలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అక్కడి నుంచి భక్తులు ఆలం పల్లి అనంతపద్మనాభస్వామి దేవాలయం వరకు పల్లకీ మోశారు.

## తాత్కాలికంగా ప్రజావాణి రద్దు..

వికారాబాద్, అక్టోబర్ 15: రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున, జిల్లా అధికారులందరూ వివిధ రకాల ఎన్నికల విధులు నిర్వహిస్తున్న దృష్ట్యా ప్రజావాణి కార్యక్ర మాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు వివరించారు. ఎన్నికల నిర్వహణ అనంతరం తిరిగి డిసెంబర్ మాసంలో ప్రజావాణి నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజావాణి కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు అసౌ కర్యానికి గురికాకుండా ఈ విషయాన్ని గమనించాలన్నారు.